# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శనివారం ఫిబ్రవరి 17 2024 పేజీలు : 8






## వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య
- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి
- వాలంటీర్లను సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్రా , అవార్డులతో ఘనం సన్మానించిన
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

4



# బర్డ్ ఫ్లూ... కలకలం!





- నెల్లూరు జిల్లాలో విస్తరిస్తున్న బర్డ్ ఫ్లూ
- వేలాది సంఖ్యలో కోళ్లు మృత్యువాత
- భయాందోళనలో గ్రామాలు
- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
- చికెన్ అమ్మకాలపై కలెక్టర్ నిషేధం
- ఎవియన్ ఇన్ ఫ్లూయెంజా వ్యాప్తి చెందలేదు

▶... వివరాలు 2 లో

నెల్లూరు జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి( ఎవియాన్ ఇన్ ఫ్లూ యెంజా) వ్యాప్తి చెందకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో బర్డ్ ఫ్లూ నివారణపై జిల్లా కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)








3

## దుష్టపాలనకు ప్రజలు... చరమగీతం పాడాలి

- మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి
- మాజీ ఎమ్మెల్యే సతీమణికి ఘన స్వాగతం
- సీఎం జగన్ ప్రజాసంపదను భారీగా దోచుకున్నారు
- రాష్టాభివృద్ధి చంద్రబాబుతో నాయుడుతోనే సాధ్యం
- టీడీపీ మానిఫెస్తో ప్రతి ఒక్క కుటుంబానికి నచ్చుతుంది
- తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే రాష్ట్ర భవిష్యత్తు
- రాష్టాభివృద్ధి చంద్రబాబుతో నాయుడుతోనే సాధ్యం
- బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో సంధ్యారాణి



## జగనన్న ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్లు... వేగవంతం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జవహర్ రెడ్డి

4



ప్రజాప్రశ్న
శనివారం 17 ఫిబ్రవరి 2024



## ఫిబ్రవరి 18న సిరామిక్ పూర్వ విద్యార్థుల అల్యూమిని మీట్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ

- వాయిస్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ గా కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు లోని సిరామిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఫిబ్రవరి18 వతేదీన అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సిరామిక్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం "అల్యూమిని మీట్" నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాల లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛందంగా కళాశాల లో వసతుల కల్పనకు, అభివృద్ధికి సహకరిస్తుండడం అభినందనీయం అన్నారు. అల్యూమిని అసోసియేషన్ వ్యవస్థాపకులు, పూర్వ ప్రిన్సిపాల్ సుబ్బారావు మాట్లాడుతూ 1956లో సిరామిక్ కళాశాల ఏర్పాటై సిరామిక్ టెక్నాలజీ విద్యాబోధనలో రాష్ట్రం లోనే ఏకైక విద్యాసంస్థ గా పేరుగడించి ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడం గర్వకారణం అన్నారు. ఈ కళాశాల విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత ఉద్యోగాలలో రాణిస్తూ కళాశాల కీర్తిని పెంచాతున్నారన్నారు.1986 లో ఆటా నమస్ స్టేటస్ సాధించిందన్నారు. సింగిల్ బ్రాంచ్ విద్యా సంస్థ గా సథరన్ రీజియన్ లోనే ఇలాంటి కళాశాల లేదన్నారు. అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ జీ ఐ సీ టీ అధ్యక్షులు నక్కా సుబ్రహ్మణ్యం, కోశాధికారి పాండు నాయుడు, సభ్యులు గుండు సుబ్రహ్మణ్యం,రాచాల నరసింహులు,అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ కళాశాలలో విద్యాభ్యాసం చేసి ఉన్నతమైన సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకుని దేశ, విదేశాలలో స్థిర పడిన తాము పూర్వవిద్యార్థులందరినీ సమీకరించి స్వచ్ఛందంగా కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యులం కావాలనే సంకల్పంతో అల్యూమిని అసోసియేషన్ గా ఏర్పడినట్లు వెల్లడించారు.వాయిస్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ పూర్వ విద్యార్థుల సంపూర్ణ సహకారంతో తొలి విడత గా కళాశాల సమస్యల పరిష్కారానికి విజయవంతంగా కృషి చేశామన్నారు.కళాశాల అభివృద్ధి కి నిధుల సమీకరణ, టెక్నాలజీ షేరింగ్, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. హాస్టల్, మరుగుదొడ్ల సౌకర్యం లేక, ఇతర సౌకర్యాలలేమి కారణం గా గతం లో ప్రవేశాల సంఖ్య తగ్గిందన్నారు. అటువంటి పరిస్థితులలో పూర్వ విద్యార్థులందరమూ విరాళాలు అందించి 20 లక్షల రూపాయల వ్యయం తో హాస్టల్ మరమ్మత్తులు, మరుగుదొడ్ల ఏర్పాటు, మినరల్ వాటర్ ప్లాంట్, ప్రాక్టికల్స్ కు ఫర్ నేస్ లు సమాకుర్చడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం కూడా అసోసియేషన్ సభ్యుల అందరి సహకారం తో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యం గా "అల్యూమిని మీట్" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల పూర్వ విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏవో బాబు, అధ్యాపకులు జగదీశ్, కామేశ్వర రావు, వెంకటేష్, సుమన్ ,అల్యూమిని అసోసియేషన్ ఆఫ్ జీ ఐ సీ టీ అధ్యక్షులు నక్కా సుబ్రహ్మణ్యం, కోశాధికారి పాండు నాయుడు, సభ్యులు గుండు సుబ్రహ్మణ్యం,రాచాల నరసింహులు,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం

- **ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు సబ్సిడీ విద్యుత్**
- **ఎస్ఈ విజయన్ వెల్లడి**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** పిఎం. సూర్య ఘర్ సోలార్ రూఫ్ టాప్ పథకం కొత్తగా ప్రవేశపెడుతున్నారని ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు సబ్సిడీతో కూడిన విద్యుత్ ను పొందవచ్చని ఎస్ఈ విజయన్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు విద్యుత్ భవనంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ప్లే స్టోర్లో పిఎం- సూర్య ఘర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఆ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలని ఆ యాప్ లో ఏమేమి డాక్యుమెంట్స్ కావాలో తెలుసుకోవచ్చని తెలియజేశారు.

# బర్డ్ ఫ్లూ కలకలం..!

- **కోళ్ల ఉత్పత్తి..రాకపోకలపై నియంత్రణ**
- **ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రకటన**

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా పొదలకూరు, కొవూరు మండలాల్లో కోళ్ల మరణానికి ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా కారణమని భోపాల్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజ్ ల్యాబ్ వెల్లడించింది. మూడు రోజుల క్రితం చనిపోయిన కోళ్లకు సంబంధించిన శాంపిల్స్ పంపిన అధికారులకు ల్యాబ్ నుంచి వివరాలు అందాయి. బర్డ్ ఫ్లూ కారణంగానే భారీ ఎత్తున కోళ్లు మృతి చెందినట్టు పశుసంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేసినట్టు పశుసంవర్ధక శాఖ ప్రకటించింది. బర్డ్ ఫ్లూ సోకి భారీగా కోళ్లు మృతి చెందిన గ్రామాలకు కిలోమీటర్ పరిధిలోని ప్రాంతాన్ని ఇన్ ఫెక్టెడ్ జోన్ గానూ, పది కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాన్ని సర్విలెన్స్ జోన్ గానూ అధికారులు ప్రకటించారు. బర్డ్ ఫ్లూ గుర్తించిన ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలు చేయవద్దంటూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం వివిధ శాఖలకు చెందిన అధికారుల టాస్క్ ఫోర్సు బృందాలు బర్డ్ ఫ్లూ వ్యాప్తికి సంబంధించిన అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. నెల్లూరు జిల్లా నుంచి కోళ్లు, కోళ్ల ఉత్పత్తుల రాకపోకలపైనా నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, గడిచిన మూడు రోజులుగా ఎలాంటి కోళ్ల మరణాలు నమోదు కాలేదని ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఏపీలో కోళ్ల ఉత్పత్తి అధికంగా ఉండే కృష్ణా, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, నెల్లూరు, కడప, ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో బర్డ్ ఫ్లూ విస్తరించకుండా చర్యలు చేపట్టినట్టు పశు సంవర్ధక శాఖ వెల్లడించింది. పక్షుల నుంచి మానవులకు ఈ వైరస్ వ్యాప్తి చెందడం చాలా అరుదని వైద్య ఎయిమ్స్ నిపుణులు చెప్తున్నారు. అలాగే మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ చెందుతుంది అనడానికి ఆధారాలు లేవని తెలిపారు. అందువల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అయితే కోళ్ల పౌల్ట్రీకి దగ్గర్లో పనిచేసే వ్యక్తులు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రతను పాటించాలని సూచిస్తున్నారు. సరిగా వండిన పౌల్ట్రీ వంటకాలను తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. సరైన ఉష్ణోగ్రతల వద్ద వండిన పదార్థాల నుంచి వైరస్ వ్యాపించదని ఆ వేడికి వైరస్ నశిస్తుందని చెప్తున్నారు. వైరస్ సోకిన పక్షులకు తగిన దూరం పాటించడం మంచిదని సూచిస్తున్నారు.

-కోళ్ల ఉత్పత్తి.. రాకపోకలపై నియంత్రణ

ఏపీలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందుతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ఫ్లూ వ్యాప్తి కారణంగా పలు చోట్ల కోళ్లు మృత్యువాత పడటంతో ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇతర జిల్లాలకూ ఫ్లూ వ్యాప్తి చెందిందన్న వార్తలు రైతులతో పాటు చికెన్ వినియోగదారుల్ని సైతం కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ వార్తలపై స్పందించింది. రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ తాజా పరిస్థితిపై ప్రకటన విడుదల చేసింది. ఇందులో నెల్లూరు జిల్లాలోని పొదలకూరు మండలం చాటగొట్ల, కోవూరు మండలం గుబ్బలదిబ్బ గ్రామాల్లో కోళ్లు చనిపోతున్నట్లు తెలియగానే భోపాల్ లోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ కు శాంపిల్స్ పంపామని ప్రభుత్వం వెల్లడించింది. పరీక్షల్లో ఇది ఏవియన్ ఇన్ ఫ్లూయెంజ్ (ఏవియన్ ఫ్లూ)గా తేలిందన్నారు. దీంతో చనిపోయిన కోళ్లను శాస్త్రీయ పద్ధతుల్లో ఖననం చేశామని వెల్లడించింది. కోళ్లు చనిపోయిన గ్రామాలకు కిలోమీటర్ దూరంలో ఇన్ఫెక్టెడ్ జోన్ గా ప్రకటించామని తెలిపింది. నెల్లూరు జిల్లాలో కోళ్లు చనిపోయిన గ్రామాలకు 10 కిలోమీటర్ల దూరాన్ని సర్వైలెన్స్ జోన్ గా ప్రకటించి కోళ్లు, కోళ్ల ఉత్పత్తుల రాకపోకల్ని నియంత్రించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా నెల్లూరు జిల్లాలో ఎలాంటి కోళ్ల మరణాలు చోటు చేసుకోలేదని వెల్లడించింది. కోళ్లకు ఏవియన్ ఇన్ఫ్లూయెంజా వ్యాప్తి లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని పశుసంవర్ధక శాఖ ప్రకటనలో తెలిపింది. అయినా రైతులకు ఏదైనా అనుమానం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1962కు ఫోన్ లో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

*నెల్లూరు జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. కోళ్ల మరణానికి ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా కారణమని భోపాల్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజ్ ల్యాబ్ వెల్లడించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బర్డ్ ఫ్లూ గుర్తించిన ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలు చేయవద్దంటూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.*



## వైసీపీ ని గెలిపించాలి : ఎన్నికల సన్నాహక సమావేశంలో మేరిగ

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** : రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించేలా నాయకులు కృషి చేయాలని గూడూరు నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కోరారు. శుక్రవారం గూడూరు రూరల్ మండలం లో విస్తృత పర్యటన చేసిన గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పోటిపాళెం,పురిటిపాళెం,తిమ్మసముద్రం, గ్రామాల్లో ఉన్న నాయకులను కార్యకర్తలను అభిమానులను



మర్యాద పూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికలకు సిద్ధం చేయాలని కోరారు.రూరల్ మండలం లోని పోటిపాళెం,పురిటిపాళెం,తిమ్మసముద్రం,గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రణాళికలను నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయుకులు చేవూరు విజయమోహన్ రెడ్డి, అట్ల శ్రీనివాసులు రెడ్డి,ఎంపిపి గురవయ్య,కొండూరు సునీల్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపిపి మెడనోలు శ్రీనివాసులు రెడ్డి, మనుబోలు కృష్ణయ్య, ఫణీంద్ర రెడ్డి, కొట్టు అశోక్,ఈదూరు ప్రసాద్, నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శనివారం 17 ఫిబ్రవరి 2024

# దుష్టపాలనకు ప్రజలు చరమగీతం పాడాలి





**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైసీపీ దుష్ట పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని
రానున్న ఎన్నికలలో ప్రతిఒక్కరూ బాగా కష్టపడి చంద్ర బాబునాయుడును సీఎంను , మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ ను గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉం దన్నారు. అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని పెద్దఎత్తున చేరికలు జరు గుతున్నాయన్నారు. వైసీపీ పాలనలో అప్పు పుట్టకపోతే జీతాలు కూడా ఇవ్వలేని రాష్ట్రంగా మారిందన్ని మాజీ ఎమ్మెల్యే సతీమణి తేదేపా నాయకురాలు పాశిం సంధ్యారాణి అన్నారు.జగన్‌రెడ్డి అభ్యర్థులను ప్రకటిస్తుం టే అభ్యర్థులు మాత్రం వైసీపీని వదిలిపెట్టి పోతున్నారన్నారు. రాను న్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని బంగా ళాఖాతంలో కలిపివేయటం ఖాయమన్నారు.బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా శుక్రవారం గూడూరు పట్టణం 8వ వార్డు నందు స్థానిక నాయకులు గుండాల భారతి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్బంగా మాజీ శాసన సభ్యులు %ు% నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యా రాణి మీడియాతో మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు.సూపర్ సిక్స్ పథకంలో భాగంగా చంద్రబాబునాయుడు రేపు అధికారంలోకి వస్తే.మహాశక్తి పథకం కింద మహిళలకు తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేలు అందిస్తారు అని ఆమె ప్రజలను తెలియజేశారు.ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు 1500 అందిస్తారు.దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తారు.మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు అని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ని గెలిపించుకోవాలని గూడూరు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. తేదేపా నాయకులు అచ్చకాయల సుబ్రహ్మణ్యం,యువత గుండాల సందీప్, జగదీశ్, ఎ.లోకేష్,వై.

వైసీపీ దుష్ట పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్రంలో అరాచక పాలనకు చరమ గీతం పాడి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వైకాపా ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి పాలనకు రోజులు దగ్గరపడ్డాయనిమాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి పేర్కొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతూ ప్రజా సంపదను దోచుకుంటోందని విమర్శించారు. ప్రజలకు నవరత్నాల పేరుతో టోకరా వేసి పెద్ద పెద్ద భవనాలను నిర్మించుకుంటూ విలాసాలకు అలవాటుపడ్డ జగన్ ప్రభుత్వం వారి నాయకులు రాష్ట్రంలో అక్రమాలు, ఆక్రమణలతో అరాచకాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కానీ ఈ ప్రభుత్వం ఎవరి పెన్షన్ తీస్తున్నారో, ఎప్పుడు ఎవరిని పోలీస్ స్టేషన్లో



పెడుతున్నారో, ఎరువు ఎవరి ఆస్తులు కొల్లగొడతారో ప్రజలకు తెలుసునని, వారు ఏమాత్రం సంతోషం లేకుండా జీవిస్తున్నారని అన్నారు. ఈ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మద్యనిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ నాయకులే గ్రామాల్లో బెల్ట్ షాపులు పెట్టుకుని నడుపుతున్నారని, కరెంట్ ఛార్జి విపరీతంగా పెంచి ప్రజలు నడ్డి విరుస్తున్నారన్నారు. తాను చేసిన పనులు ఒకసారి గుర్తు చేసుకుని ఆలోచించి ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించి అటు రాష్ట్రాన్ని, ఇటు గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.





శివకుమార్, మురళి, సాయితేజ తదితరులు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి కిఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర %ాజ% కార్యదర్శి గోను శివకుమార్, ఎన్.నరసింహులు,యదనపర్తి జనార్ధన్ రెడ్డి,గాయం రమణయ్య,అమరయ్య నాయుడు,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ కుమారి, శ్రీదేవి,విజయమ్మ,కల్పన,దాసరి శైలజ,నెలటూరు సుప్రజ,లక్ష్మి, సుధా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు నల్ల చట్టాలు, నాలుగులేబర్ కోడ్ లు రద్దు చేసేంత వరకూ పోరాటం

- వామపక్ష నాయకుల హెచ్చరిక
- రైతుల పట్ల కేంద్రం తీరు దారుణం
- నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘం, వ్య.కా.స నాయకులు




**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మూడు నల్ల చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేంత వరకూ పోరాటం ఆగదని వామపక్ష నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం గూడూరులో కార్మిక, కర్షక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె సక్సెస్ అయింది. టవర్ క్లాక్ సెంటర్లో సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ సీఐటీయూ, రైతు సంఘం, వ్య.కా.స నాయకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను 16 నెలల సుదీర్ఘ పోరాటం ఫలితంగా రద్దు చేస్తామని ప్రకటించిందన్నారు. అయితే కేవలం ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మోదీ రైతులకు క్షమాపణ చెప్పి ఉద్యమాన్ని నిలిపివేశారన్నారు. అయితే ఇచ్చిన హామీని మాత్రం ప్రధాని విస్మరించారన్నారు. దీంతో మళ్లీ శాంతియుత ఫోరాటానికి సిద్ధమైన రైతులకు అడుగడుగునా అడ్డుపడుతూ మోదీ తన రాక్షసత్వాన్ని బహిర్గతం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం పెట్టే రైతన్నను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే భారీ ఓటమిని మూటకట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సీవీఆర్. కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్, పామంజి మణి, సురేష్, బీవీ. రమణయ్య, అడపాల ప్రసాద్, గుర్రం రమణయ్య, బుడతాటి చంద్రయ్య, రైతు సంఘం నాయకులు సీవీఆర్. కుమార్, గుండాల రమేష్, సీతా భాస్కర్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, యాకోబు, బీకేఎంయూ నాయకులు శ్రీనివాసమూర్తి, సివిల్ సప్లయ్ యూనియన్ నాయకులు బీ. సుబ్రహ్మణ్యం, కోటి, ఆర్టీసీ, పోస్టల్ యూనియన్, ఆటో యూనియన్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
శనివారం 17 ఫిబ్రవరి 2024

# వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి అని, వాలంటీర్లు సంక్షేమ సేవకులని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరుస్తున్న వాలంటీర్లు నిజమైన ప్రజా సేవకులు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు తెచ్చి సుపరిపాలన అందిస్తోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఓజిలి మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో వరుసగా నాలుగో సంవత్సరం వాలంటీర్ లకు అభినందన కార్యక్రమాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యసంబంధిత అధికారులతో కలిసి ఓజిలి మండలం లోని వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం వాలంటీర్లను సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్రా , అవార్డులతో ఘనం సన్మానించారు. వారికి పలు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ 15 ఆగష్టు 2019వ తారీఖున ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించారని తెలిపారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వరుసగా నాలుగో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమ నిర్వహణలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. వాలంటీర్లు అంటే జగనన్న సైనికులు అని, కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎంతో విశేష సేవలు చేశారని తెలిపారు. ఇన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు అని చెప్పవచ్చు అని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన సూర్యుడు కంటే ముందుగా అవ్వా తాతలకు, అర్హులైన ఇతరులకు వారి ఇళ్ళ ముంగిటకు వెళ్లి పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. జగనన్నకు మంచి పేరు తెచ్చేలా మీరు పనిచేస్తున్నారని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిది అని, సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్న నిజమైన నాయకుడు అన్నారుపేదవాడికి సేవ చేస్తే దేవుడికి చేసినట్లే అని నమ్మి ప్రజా సేవ చేయాలని తపిస్తున్న వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల ముంగిటకు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా చాలా చక్కగా అందుతున్నాయని అన్నారు. విద్యే అన్నింటికీ మూలం అని అన్నారు. కోటీశ్వరుడు వారి పిల్లలను ఇంగ్లీష్ మీడియం లో చదివించి మంచి విద్య అందించాలని చూస్తారో, అలాగే పేద ప్రజల పిల్లలకు కూడా ఇంగ్లీష్ మీడియం విద్య ప్రభుత్వ పాఠశాలలలో అమలుతో నాణ్యమైన విద్య అందిస్తూ వారు దేశ విదేశాల్లో రాణించేలా వారికి అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాల అమలుతో మంచి చేకూర్చడం జరుగుతోందని అన్నారు. అవినీతి మచ్చ లేకుండా ప్రజలకు సేవలను అందిస్తున్న వాలంటీర్లకు ధన్యవాదాలు అని అన్నారు. ఓజిలి మండలం లో ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం సేవ రత్న 5 మందికి, సేవ మిత్ర 154 మందికి, సేవా వజ్ర ఒకరికి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా వారికి అందజేశారు.

వాలంటీర్ ల పని తీరుకు ఇది నిదర్శనంగా భావించి హితోదిక పారితోషకంగా ప్రతిభ కనపరచిన సేవా వజ్ర ల తో పాటు మెడల్, బ్యాడ్జ్, ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానాలు చేస్తున్నారని, వాలంటీర్ లు మరింత సేవలందించేలా ఉండాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. వాలంటీర్లు ప్రజలకు ఎంతో చేరువగా ఉంటూ వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు అని అన్నారు. కోవిడ్, తుఫాన్ తదితర ప్రకృతి వైపరీత్యాల లో వాలంటీర్లు సేవలు వెల కట్టలేనివని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర లుగా సన్మానిస్తూ నగదు పురస్కారాలు అందించడం సంతోషం గా ఉందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మంచి పాలన అందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓజిలి ఎంపీడీవో శ్రీనివాసులు,మండల ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి రెడ్డి, కుందం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి,మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, ఉధ్యక్షులు లెక్కల. ప్రసాద్ నాయుడు,మహిళ అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు, శేఖర్, నవీన్,కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా,వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్, వెంకట సుబ్బరాజు, గ్రద్ద గుంట వైకాపా సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు,సర్పంచ్లు మహేంద్ర రెడ్డి,సురేష్ రెడ్డి, కొండూరు దామోదర్ రాజు,, ఖాదర్ బాషా, కృష్ణయ్య గసుబ్బారాయులు, పెంచలయ్య,పంచాయతీ కార్యదర్శులు అధికారులు ప్రజాప్రతినిధులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న ఇల్లా నిర్మాణాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి

▶▶ **రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జవహర్ రెడ్డి**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు, కరువు మండలాల్లో చేపట్టాల్సిన చర్యలు, ఉపాధి హామీ పనులు, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై కూడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లోపాలను సరిచేసి పనులను వేగవంతం చేయాలన్నారు. అసైన్ భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో కరువు మండలాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలని, బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, నీటి సరఫరా మొదలైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. స్పాట్ టెస్టింగ్ లు, కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి, డ్వామా పిడీ వెంకట్రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎంహెచ్వో పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవర ప్రసాద్, జిల్లా రిజిస్టార్ బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధం" భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

▶▶ సత్యవేడు వైకాపా సమన్వయకర్త నూకతోటి రాజేష్

**సత్యవేడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఈనెల 18ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు వేదికగా జరగనున్న 'సిద్ధం' భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వైకాపా సత్యవేడు సమన్వయ కర్త నూకతోటి రాజేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల విషపూరిత పన్నాగాలను బట్టబయలు చేసి ప్రజా చైతన్యాన్ని స్ఫురింపచేసేలా సాగే 'సిద్ధం' సభకు కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. శుక్రువారం సత్యవేడు ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో పార్టీ కీలక నేతలతో కలిసి 'సిద్ధం' పోస్టర్లను రాజేష్ ఆవిష్కరించారు. సిద్ధం సభకు పార్టీ శ్రేణులు తరలివచ్చేందుకు తగిన ఏర్పాట్లు పై సమీక్షించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మేన్ నిరంజన్ రెడ్డి, పగడాల రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, గురుప్రసాద్, వంశీ రెడ్డి, రాబర్ట్, సురేష్ ,షేక్ మస్థానీ తదితరులు పాల్గోన్నారు.

# మే 31లోగా అడిట్ పూర్తి చేయాలి..!

▶▶ **దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ డైరెక్టర్ వియన్. బాబు**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** విద్యుత్ భవన్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ వి.యన్.బాబు జిల్లాలోని విద్యుత్ రెవిన్యూ కార్యాలయాల అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్, ఉప విద్యుత్ రెవిన్యూ కార్యాలయాల జూనియర్ అకౌంట్స్ అధికారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 2023- 24 ఆర్థిక సంవత్సరం కు సంబంధించిన అకౌంట్స్ ను మే 31 తేదీ లోపల ఆడిట్ చేసి పూర్తి చేయాలని తెలిపారు. ఆర్థిక సంవత్సరం జరిగిన లావాదేవీలను సక్రమంగా పొందుపరిచారా లేదా చెక్ చేసుకోవాలని తెలియజేశారు. రెవిన్యూ బకాయలు 100 శాతం రాబట్టాలని, ప్రభుత్వ సర్వీసుల బకాయిలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన కల్పించాలని మరియు వినియోగదారునికి సకాలంలో సక్రమంగా బిల్లు అందుతుందా లేదా అని తనిఖీ చేయాలని తెలిపారు. ఇక ఇంటర్నల్ ఆడిట్ మొత్తం కంప్యూటరైజెడ్ చేయడం జరిగిందని ఇక పేపర్ వర్క్ ఉండదని తెలియజేశారు. ఏదైనా ఆడిట్ కు సంబంధించిన పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి వినియోగదారుడు బిల్ అందించిన 15 రోజుల లోపల బిల్లు కట్టుకుంటే సర్ చార్జీ పడకుండా ఉంటారని తెలియజేశారు. అనంతరం విద్యుత్ భవనంలోని ట్రైనింగ్ సెంటర్ తనిఖీ చేయడం జరిగింది. ట్రైనింగ్ ఎలా జరుగుతుంది మరియు వారికి ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఏ.సోమశేఖర్ రెడ్డి, అకౌంట్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

ప్రజాప్రశ్న
శనివారం 17 ఫిబ్రవరి 2024

# అధర్మం పై ధర్మమే గెలుస్తుంది



- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని
- రాజకీయం చేయరు... వ్యాపారం చేస్తారు
- రాబోవు ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం
- రాజధాని ఫైల్స్ చిత్రం ఆలోచింప చేస్తుంది
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఆలస్యం అవ్వొచ్చు కానీ, అధర్మం పై ఎప్పుడు ధర్మమే గెలుస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, సాయినగర్ పంచాయితీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు.ప్రజాసేవ చేయటం కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకునే ఎమ్మెల్యే చేసేది మాత్రం వ్యాపారమని పులివర్తి నాని ఆరోపించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని గత రెండు సార్లు గెలుపొందిన ఆయన ఈసారి బంగోలుకు మకాం మార్చాడని అన్నారు. దాదాపు 10 ఏళ్లలో చెప్పుకోదగిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. 4 పదవులు అడ్డం పెట్టుకొని 5వేల కోట్లు ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను దోచేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తనను నమ్ముకున్న క్యాడర్ ను కూడా పక్కన పెట్టేశాడని వెల్లడించారు. పార్టీలో సెకెండ్ లీడర్ లేకుండా అన్ని తానై ఏక చక్రాధిపత్యం సాగిస్తూ.. రాచరిక పాలనను గుర్తు చేస్తున్నాడని చెప్పారు. ఆయన పాలనలో 9 ఏళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా ఎమ్మెల్యే కు బుద్ధి చెబుతారని పులివర్తి నాని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు.

-రాజధాని ఫైల్స్ చిత్రం ఆలోచింప చేస్తుంది

రాజధాని ఫైల్స్ చిత్రం ప్రజలను ఆలోచింప చేస్తుందని పులివర్తి నాని అన్నారు. సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో పటాపంచలైయ్యాయని పేర్కొన్నారు. రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో చిత్రం కథ చెపుతుంది. ప్రభుత్వం టెర్రరిజంతో చేసిన విధ్వంసం ఈ సినిమా ద్వారా అందరికీ చేరుతుందని జగన్ భయపడ్డాడని పులివర్తి నాని అన్నారు.



# అందరి ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం । ఎంపీ ఆదాల



- 57 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- రూ. 57.59లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి
- ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన ఎంపీ ఆదాలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎంపీ ఆదాలకే మా ఓటు
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారుల మనోగతం

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. శుక్రవారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడి హాస్పిటల్ లో సొంత ఖర్చులు తో చూపించుకున్న 57 మంది బాధితులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సీఎం సహాయనిధి ద్వారా రూ.57.59 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అందరికీ ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం 57 మందికి 57.59 లక్షల విలువైన చెక్కులను అందజేస్తున్నామని, మరికొన్ని చెక్కులను కూడా బాధితులకు త్వరలోనే అందిస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అన్ని విధాల సహకరించిన ముఖ్యమంత్రి కార్యాలయం అధికారి హరికృష్ణలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తమ ఆర్థిక స్థితిగతులు సక్రమంగా లేనందువల్ల మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని సంప్రదించడం జరిగిందని, వెంటనే తమకు అవసరమైన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులను మంజూరు చేయించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి తమ తమ కుటుంబం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వచ్చే ఎన్నికల్లో తమ ఓటును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆదాల ప్రభాకర్ రెడ్డికి వేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు పొందిన బాధితులు బహిరంగంగా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు పొందిన పలువురు బాధితులకు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసి చైర్మన్ కోటేశ్వరరెడ్డి తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.




## తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యం

- తపాలా శాఖ సూపరింటెండెంట్ ఎస్ఎస్ వీఏకే. కుమార్ వెల్లడి
- బాధితులకు రూ. పది లక్షల బీమా చెక్కును అందిస్తున్న దృశ్యం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యంను తపాలా శాఖ అందిస్తోందని ఆ శాఖ సూపరింటెండెంట్ ఎస్ఎస్ వీఏకే. కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఆయన ప్రధాన పోస్టల్ కార్యాలయంలో తపాలా శాఖలో జీపీజీ ప్రమాద పాలసీ చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రమాద బీమా పరిహారం 10 లక్షల చెక్కును ఆయన బాధితురాలికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక ప్రీమియం రూ. 555 తో పది లక్షల ప్రమాద భీమా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ బీమా తో ప్రమాదం వలన మృతి చెందినా, అంగవైకల్యం సంభవించినా రూ. 10 లక్షలు, హాస్పిటల్ ఖర్చులు లక్ష, ఒకసారి హెల్త్ చెకప్, టెలి కన్సల్టేషన్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. జీపీజీ పాలసీలు మార్కెట్ లో అతి తక్కువ మొత్తానికి లభిస్తున్న లాభాదాయక పాలసీలు అన్నారు. ఈ పాలసీ చేసుకొని రోడ్ ఆక్సిడెంట్, పిడుగుపాటు, కరెంటు షాక్, పాముకాటు వంటి ప్రమాదాలకు భీమా పొందవచ్చన్నారు. ఈ పాలసీలు ప్రతి పోస్ట్ ఆఫీస్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్దిదారులు ఈ పాలసీ గురించి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తపాలా శాఖకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది, ఏఎస్పీ బీ. మణికంఠన్, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ శరత్ కుమార్, మేనేజర్ వేణు, అసిస్టెంట్ మేనేజర్ గురుభావన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణవనంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించారు. ఉదయం సూర్యుని కిరణాలు సూర్యప్రభ వాహనం లో కొలువైన స్వామి, అమ్మవార్లపై ప్రసరించడాన్ని భక్తులు దర్శించుకుని ఆనందపరవశు లయ్యారు.ఉదయం 6.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సూర్యప్రభ, చిన్నశేష, పల్లకీ, కల్పవృక్ష, పెద్దశేష వాహన సేవలు, తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు.సాయంత్రం 6.30 గంటలకు చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచారపరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నారాయణ పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న శనివారం 17 ఫిబ్రవరి 2024

# ‘స్వర్ణముఖి’ నామరూపాల్లేకుండా పోయింది



▸▸ రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి ధ్వజం

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ స్వర్ణముఖి నదిలో యదేచ్ఛగా “ఇసుక మాఫియా” రాజ్యమేలుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికార యంత్రాంగం చోద్యం చూస్తుందని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీ నాయకుల పదవుల కోసం వారి రాజకీయ ధన దాహానికి బలి పశు వులుగా మారి ఉద్యోగాలు కోల్పోయి మనోవేదనకు గురైన ఐఏఎస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల దయనీయ దీనస్థితిని అన్నీ శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగస్తులు గమనించి రాజకీయ నాయకుల “ఉచ్చులో” పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుపతి జిల్లా నూతన కలెక్టర్,ఎస్పీ గారు సంయుక్తంగా స్వర్ణముఖి పరివాహక ప్రాంతాలలో రాజకీయ నాయకుల సంపూర్ణ సహకారంతో యదేచ్ఛగా జరుగుతున్న “ఇసుక మాఫియా” పై ఉక్కు పాదం మోపి ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నదీ పరివాహక ప్రాంతాలను, చెరువులను సంరక్షించుకోవాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా ప్రభుత్వ,అధికార యంత్రాంగం నిర్లక్ష్యంపై “హైకోర్టు”కి నివేదిక ఇవ్వడం శుభ పరిణామని ఆయన పేర్కొన్నారు. తిరుపతి రూరల్ గ్రామాలలోని చిగురువాడ,చానంబట్ల, పైడిపల్లి, అడపారెడ్డి పల్లి, దుర్గ సముద్రం, తనపల్లి, తిరుచానూరు, తండ్లం, గాజులమన్యం మీదుగా ప్రవహించే స్వర్ణముఖి నది రూపురేఖలు పూర్తిగా మారిపోయి సుమారు 30 అడుగుల లోతు “బావి” లుగా దర్శనమిస్తున్నా జిల్లా రెవెన్యూ, పోలీస్ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధ్యతారాహిత్యం అన్నారు స్వర్ణముఖి పరిసర గ్రామాలలోని ప్రైవేటు పట్టా భూములలో ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసిన ఇసుకను సైతం అమ్మాలన్నా “ఒక రోజుకి ఒక ట్రాక్టర్ 3500 రూ””” అధికార పార్టీ నాయకులకు చెల్లిస్తున్నామని,గ్రావెల్ కు ఒక రోజుకి “ఒక టిప్పర్ సుమారు 9 వేలు చెల్లిస్తున్నామని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. స్వర్ణముఖిలో ఇసుక పూర్తిగా కనుమరుగైందని హిటాచి,జెసిబి లాంటి భారీ వాహనాలతో ప్రకృతి సంపదలను కొంత మంది జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో కొల్లగొడుతున్నారని ప్రశ్నించిన “గ్రామస్తులపై అక్రమ కేసులు” బనాయించి వేధిస్తున్నారని ప్రతి గ్రామంలోని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. స్వర్ణముఖికి ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు వినియోగించే “స్మశానాలను” సైతం ఇసుక కోసం జెసిబి లతో త్రవ్వేస్తున్నారని “శవాలను ఖననం” చేసుకోవడం కష్టతరంగా మారిందని పరిసర ప్రాంత గ్రామస్తులు ప్రభుత్వ అధికారుల,అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో ఆవేదనతో కుమిలిపోతున్నారన్నారు. తిరుపతి జిల్లా రెవెన్యూ,పోలీస్ అధికార యంత్రాంగం సంయుక్తంగా దాడులు చేసి “ఇసుక మాఫియాను ఉక్కు పాదం”తో అణిచివేసి ప్రకృతి సంపదను,పర్యావరణాన్ని సంరక్షించాలని నవీన్ డిమాండ్ చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** క్రీడలతో మానసిక ఉల్లాసం ఆరోగ్యం, శారీరాక దారుఢ్యం లభిస్తుందని విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడల పట్ల మక్కువ చూపించాలని గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం గూడూరు ప ట్టణ సమీపంలోని గోగినేని పురం లో ఉన్నఆదిశంకర పాఠశాలలో వార్షిక క్రీడా పోటీలు నిర్వహించారు. రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలో ఆడడం వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని నేటి పరిస్థితుల్లో పిల్లలు ఎక్కువగా టీవీలు సెల్ ఫోన్లు కు టైం కేటాయిస్తున్నారని అన్నారు తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని క్రీడలలో గెలుపు ఓటములు అర్థం చేసుకుంటారని అవి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై మనోజ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ రూపవతి, మల్లికార్జున్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ స్థాయిలో పోటీపడాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం

▸▸ యూనివర్సిటీ ఆన్లైన్ కోర్సులను ఎడ్ ఎక్స్ సంస్థతో ఒప్పందం చేసుకోవడం గర్వకారణం

▸▸ విఎస్ యూ రిజిస్ట్రార్ పి. రామచంద్రారెడ్డి



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** మన విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంతర్జాతీయ యూనివర్సిటీల ఆన్లైన్ కోర్సులను ఎడ్ ఎక్స్ సంస్థ ద్వారా అందించేందుకు ఒప్పందం చేసుకోవడం మనందరికి గర్వకారణమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్టార్ ప్రొఫెసర్ పి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ ఆన్లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్ ప్రతినిధులు సీఎం ఆధ్వర్యంలో ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ గా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రామచంద్రారెడ్డి, సిడిసి డీన్ సిహెచ్ విజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు స్వీకారం చుట్టిన ముఖ్యమంత్రి ఉన్నత విద్యలో కూడా నాణ్యమైన విద్య అందేలా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. మన విద్యార్థులు గ్లోబల్ సిటిజన్లుగా ఎదిగేందుకు ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల విశ్వవిద్యాలయాల్లో లభించే కోర్సులను ఎడ్ ఎక్స్ ఆన్లైన్ కోర్సుల సంస్థ ద్వారా ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టడం మన విద్యార్థుల అదృష్టంగా భావించాలన్నారు. దీంతో ప్రపంచ స్థాయిలో భాషా పరిజ్ఞానం, నైపుణ్యం పెంపొంది మన విద్యార్థులకు కూడా అత్యుత్తమ ప్రతిభ




గల విద్యార్థులుగా తయారై, గొప్ప ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందగలుగుతారన్నారు. ఉన్నత విద్య చదువుల చరిత్రలో ఇది ఒక సువర్ణ అధ్యయంగా ఆయన వర్ణించారు. ఈ అవకాశాన్ని వర్సిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎడెక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ హుస్సేనయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, కమ్యూనిటీ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి వి జ్యోత్స్న, విక్రమ సింహపురి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.